# ఆశీర్వదించండి........

# ఎమ్మెల్యే సహకారంతో పంచాయితీని మరింత అభివృద్ధి చేస్తా

# సిఎస్పి బస్తీ సర్పంచ్ అభ్యర్థి లావణ్య విస్తృత ప్రచారం





ఇల్లందు సాక్షి శ్రీ: ఇల్లందు మండలంలోని సి ఎస్ పి బస్తి గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మోకాళ్ళ లావణ్య విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తూ ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్నారు .ప్రజలు సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో సీఎస్పీ బస్తీ గ్రామపంచాయతీని రెండింతలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు లావణ్య హామీ ఇస్తున్నారు.

# నాడు చేసిన అభివృద్ధి... ప్రవంతి విజయానికి సోపానాలు

# తిలక్ నగర్ జి పి సర్పంచ్ అభ్యర్థి  ప్రవంతి ఇంటింటి ప్రచారం






ఇల్లందు సాక్షి శ్రీ- ఇల్లందు మండలంలోని తిలక్ నగర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ గా ధనసరి స్రవంతి ఉన్న హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు .ప్రజలకు కావాల్సిన సకల సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించారు .నాడు చేసిన అభివృద్ధి పనులే నేడు గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ధనసరి విజయానికి సోపానాలుగా నిలుస్తాయని ప్రజలు అంటున్నారు .గతంలో చేసిన అభివృద్ధి పనుల వల్ల నేడు స్రవంతి ప్రచారం కు ఏ ఇంటికి వెళ్లిన మంచి ఆదరణ లభిస్తుంది. రెండవసారి కూడా స్రవంతి విజయం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.తిలక్ నగర్ గ్రామపంచాయతీలో శనివారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకుడు సారయ్య నాయకులు బంధం నాగయ్య, శ్రీను ,బొప్పిశెట్టి సత్యనారాయణ, ఎట్టి హరికృష్ణ ,ధనసరి రాజు, పద్మ ,లక్ష్మణ్, సురేష్, ఖా సిం ్ రవి ,సాయి కృష్ణ ,వీరయ్య ,మల్లయ్య రాజశేఖర్ హరీష్ సైత్ మియా శ్రీకాంత్ మల్లయ్య సరోజ తదితరులు పాల్గొన్నారు

# సమర్థత కలిగిన నాయకురాలు" పూనెం కవిత"

# –సిపిఐ నేత సారయ్య

## విజయలక్ష్మి నగర్ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి కవిత ప్రచారం




ఇల్లందు సాక్షి శ్రీ: ఇల్లందు మండలం విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ అభివృద్ధి స్థానిక ప్రజల చేతుల్లోనే ఉందని ,ఉంగరం గుర్తుకు ఓటు వేసి సమర్థత కలిగిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి  కవిత ను గెలిపించాలని, ప్రతిపక్షాలు ,ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలిస్తే గ్రామపంచాయతీ అభివృద్ధికి దూరమవుతాయని సిపిఐ సీనియర్ నాయకుడు సారయ్య పేర్కొన్నారు. శనివారం గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి కవిత నాయకులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కావాలంటే అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థిని కవితని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కవితకు ఎమ్మెల్యే పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు .ఉంగరం గుర్తుకు ఓటు  వేసి గెలిపిస్తే గ్రామపంచాయతీని అన్ని రంగాల అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి కవిత అన్నారు

